


నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం | 10 ఆగస్టు 2024 | పేజీలు 8

**విద్యతోనే గిరిజనుల అభ్యున్నతి**
లోపల పేజీలో

### ఆసుపత్రుల ఆధునీకరణకు
## నిధులు ఇవ్వండి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- 5 కోట్ల వ్యయంతో కోవూరు కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం
- 2.5 కోట్ల రూపాయలతో బుచ్చిరెడ్డి పాలెం కమ్యూనిటి హెల్త్ సెంటర్లో ఆధునీకరణ పనులు
- శిథిలావస్థకు చేరుకున్న మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానంలో1.5 కోట్ల వ్యయంతో కొత్త భవనానికి ప్రతిపాదనలు


6లో..

# మెరుగైన వైద్య సేవలతో ఎన్టీఆర్ వైద్యసేవ

- ఆరోగ్యశ్రీ నిర్వీర్యం కేవలం ఆరోపణలు మాత్రమే
- పొదలకూరు, వింజమూరు మండలాలలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు
- నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి
- ఆయుష్మాన్భారత్, ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు
- మంత్రి సత్య కుమార్ యాదవ్



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :**
ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్న సంకల్పంతో ఆరోగ్యశ్రీగా ఉన్న పథకాన్ని ఎన్టీఆర్ వైద్యసేవగా మాత్రమే మార్చడం జరిగిందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు గానీ, ఆలోచన గానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన నెల్లూరు నగరంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో నెల్లూరు పినాకిని లైన్స్ క్లబ్ వారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్ ను నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నెల్లూరుకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌కు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నేటి పరిస్థితులలో రోజురోజుకు డయాలసిస్ పేషెంట్లు అధికమవుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి డయాలసిస్ మిషన్లు విరాళంగా అందించడం హర్షణీయమని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆరు డయాలసిస్ మిషన్లను ఉచితంగా అందించిన నెల్లూరు పినాకిని లైన్స్ క్లబ్ నిర్వాహకులను మంత్రి సత్యకుమార్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా రాష్ట్రంలోనే అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. తనకు నెల్లూరు జిల్లాతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని, తాను ధర్మవరం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సమయంలో నెల్లూరు నుండి అనేకమంది బిజెపి కార్యకర్తలు వచ్చి తన గెలుపుకు కృషి చేశారని మంత్రి తెలియజేశారు. వైద్యఆరోగ్యశాఖలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని అయితే గత ప్రభుత్వం జీరో వేకెన్సీస్

-మిగతా 2లో




### మర్రిపాడు సెంటర్‌లో వసతులు కరువు !
# త్రాగునీటికి తప్పని తిప్పలు



- బస్ షెల్టర్‌లో ప్రయాణికులు ఇక్కట్లు
- మరుగుదొడ్లు లేక మహిళల అవస్థలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నూతన తహాసిల్దార్‌పైనే మండల ప్రజల ఆశలు

**అసలే మండల కేంద్రం. ఆపై నిత్యం అధికారులు పాలకులు తిరిగే ప్రాంతం. ఆపై బోలెడు సమస్యలు. పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు. కనీసం త్రాగునీటి వసతి కూడా కల్పించలేని పరిస్థితి ఆ అధికారులకు పాలకులకు దక్కిందని చెప్పవచ్చు. ఆ సెంటర్లో వసతులు లేక ప్రయాణికులు ప్రజలు నానా తంటాలు పడుతుంటే కన్నెత్తి చూసే నాదిడే కరువడంతో వారి అవస్థలకు అంతులేకుండా పోతుంది. అదే మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్.**

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**
మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్‌లో వసతులు కరువయ్యాయి. కనీసం త్రాగునీటికి కూడా నోచుకోకపోవడంతో ప్రయాణికులు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి నిత్య అవసరాల కోసం వచ్చిన ప్రజానీకానికి త్రాగునీరు కూడా లేకపోవడంతో కూల్ డ్రింక్ షాపుల్లో నీటిని రెండు రూపాయలు ఇచ్చి కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతోపాటుగా

-మిగతా 6లో



# మైపాడు ఘాట్‌కి పూర్వ వైభవం తీసుకొస్తా..

- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- కిసాన్ నగర్‌లోని సాయినాథునికి ప్రత్యేక పూజలు
- మైపాడు గేటు సెంటర్‌లో ఆంజనేయ స్వామి దర్శనం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మైపాడు గేటు కిసాన్ నగర్‌లో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన విగ్రహ ప్రతిష్టా మహా కుంబాభిషేకాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మహాకుంబాభిషేకాల ఉత్సవాల్లో మంత్రి పాల్గొని సాయినాథుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మైపాడు గేటు సమీపంలో వెలసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక మైపాడు తెప్పోత్సవం ఘాట్‌ని ఆయన సందర్శించారు. స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఘాట్‌కి పూర్వవ వైభవం తీసుకుకొస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మంత్రితోపాటు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ నగరాధ్యక్షుడు మామిడాల మధు, స్థానిక టీడీపీ నేతలు కోవి రమణయ్య, నారాయణరెడ్డి, వెంకారెడ్డి, మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం : మంత్రులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి నిజమైన ప్రజాపాలనకు నాంది పలుకుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి మంత్రి నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్యతేజ పాల్గొన్నారు. స్వయంగా రాష్ట్ర మంత్రి ప్రజా పరిష్కార వేదిక నిర్వహించడంతో అర్జీదారులు పోటెత్తారు. పడారుపల్లి చెందిన దివ్యాంగురాలు పార్వతి అనే మహిళను దూరంగా చూసిన మంత్రి నారాయణ కలెక్టర్‌ను వెంట బెట్టుకుని స్వయంగా ఆమె వద్దకు వెళ్లి అర్జీ తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని, కేవలం మొక్కుబడిగా అర్జీలు స్వీకరించడం కాకుండా అవకాశం ఉన్నంత మేరకు ఆయా అర్జీలకు తక్షణ పరిష్కారం చూపుతున్నామన్నారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపుతున్నామని, రాష్ట్రస్థాయిలో పరిష్కారమయ్యే దరఖాస్తులను అక్కడికి పంపడం జరుగుతుందన్నారు. ఎక్కువగా రెవిన్యూ పరమైన సమస్యలు వస్తున్నాయన్నారు. అస్తవ్యస్తమైన పాలనను గాడిలో పెట్టి ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపి నిజమైన ప్రజా పరిపాలనకు నాంది పలుకుతామన్నారు. జగనన్న లేఅవుట్‌లలో జరిగిన అక్రమాలపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని, అదేవిధంగా నెల్లూరు మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం లో జరిగిన ఫోర్జరీ సంఘటనలపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డిపిఒ సుస్మిత, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్వద, డీఈవో రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలతో ఎన్టీఆర్ వైద్యసేవ

*(మొదటి పేజీ తరువాయి)*

సిస్టమ్ ను ప్రచారం చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శిస్తున్నామని అక్కడ పరిస్థితులను సమీక్షించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెంటనే ఆలస్యం లేకుండా పరిష్కార చర్యలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతుందని మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అవినీతికి పాల్పడుతూ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఒక ఆదాయ వనరుగా ఏర్పరచుకొని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించకుండా నిర్వీర్యం చేసిందని మంత్రి సత్య కుమార్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 25 లక్ష రూపాయలు విలువచేసే బీమా పథకాన్ని తీసుకొస్తున్నామని తెలియజేయడం జరిగిందని అయితే ఆ పథకం సాధ్య, అసాధ్యాయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నాయని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆయుష్మాన్ భారత్ వల్ల 60లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్తుందని, అదేవిధంగా రాష్ట్రంలో ఒక కోటి 30లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మీడియాకు వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్, ఆయుష్మాన్ భారత్, ఇన్సూరెన్స్ మూడింటిని అనుసంధానం చేసి ఒక నూతన పథకంగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యానించారు. లైన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, నెల్లూరు పినాకిని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరు డయాలసిస్ మిషన్లు విరాళం ఇవ్వడం వాటి ప్రారంభోత్సవానికి నన్ను స్థానిక రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించేందుకు ఆహ్వానించడం



సంతోషంగా ఉందని మంత్రి సత్య కుమార్ చెప్పారు. గత ప్రభుత్వం ప్రజా ఆరోగ్య విషయంలో కూడా అవినీతి కార్యక్రమాలకు పాల్పడిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. సెక్యూరిటీ, శానిటేషన్ ఏజెన్సీలతో కుమ్మక్కై ఆ విభాగాల్లో కూడా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడిందని మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల నుండి మంత్రి సత్య కుమార్ పలు ఫిర్యాదులను రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పలువురు ఉన్నతాధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పి.సురేందర్‌రెడ్డి శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత భయ్యా వాసు, మొగరాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామికి పల్లకి సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం నందు శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి అభిషేకం, పల్లకి సేవ, గరుడ పంచమి సందర్భంగా పెద్ద గరుత్మంతునికి అభిషేకం, విశేష పూజలు, చిన్న గరుడ సేవ గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. గరుడ సేవ గిరి ప్రదక్షిణకు ఉభయ కర్తలు గ యం రామకృష్ణ రావు నెల్లూరు కుటుంభ సభ్యులు వ్యవహరించగా అమ్మవారి పల్లకి సేవ ఉభయ కర్తలుగ వి సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించగా పై పూజా కార్యక్రమాలులో ఆలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి ఎం.సుధీర్, అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల వద్ద గ్రామస్తులు ఆందోళన

- హెడ్మాస్టర్ విజయలక్ష్మి వైఖరిపై అసహనం
- పాఠశాల గేటు వద్ద గంట పాటు నిరసన
- లోపలకు వెళ్ళనీయకుండా అటకాయింపు
- చర్చలు జరిపిన ఎంఈఓ మధుసూదన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నిర్వాసిత గ్రామం శంభుని తోపు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాల వద్ద స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ ఆందోళన శుక్రవారం చోటుచేసుకుంది. స్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్ విజయలక్ష్మి పనితీరు సరిగా లేదంటూ గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన స్కూల్ మేనేజ్ కమిటీ ఎన్నికల ప్రక్రియలో హెడ్మాస్టర్ ఏకపక్ష ధోరణి అవలంబిస్తూ ఎన్నికలు జరిపారని గ్రామస్తులతో సంబంధం లేకుండా ఆమెకు ఇష్టం వచ్చినట్టుగా ఎన్నికలు చేశారని ఆరోపిస్తూ గ్రామస్తులు వివాదం చేశారు. ఉదయాన్నే స్కూల్‌కి వచ్చిన హెడ్మాస్టర్‌ను గేటు వద్దే గ్రామస్తులు నిలిపివేశారు. స్కూల్ ఆవరణంలోకి వెళ్లకూడదంటూ నిరసన వ్యక్తం చేశారు. మిగిలిన ఉపాధ్యాయులను, విద్యార్థులను స్కూల్‌లోకి పంపించారు. ఓవైపు గ్రామస్తులు ఆందోళన కొనసాగుతుండగా మరోవైపు మిగిలిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన చేశారు. సుమారు గంటపాటు హెడ్మాస్టర్ గేటు వెలుపలి ఉండిపోయారు. ఇటువంటి నోటీసు లేకుండా ఆయా రాజమ్మ ను తొలగించడం, మధ్యాహ్నం భోజన పథకం బిల్లు చెల్లింపుల్లో వర్కర్స్‌కు అదనంగా బిల్లులు చెల్లింపులు చేయడం, తదితర అంశాలపై విచారణ చేపట్టాలని గ్రామస్తులు మొండికేశారు. దీంతో హెడ్మాస్టర్‌కు గ్రామస్తులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. సుమారు గంటపాటు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పరిపాలనాపరమైన తప్పులు చేసిన హెడ్మాస్టర్ ను తొలగించాలంటూ గ్రామస్తులు నినాదం చేశారు. గ్రామస్తులు ఆందోళన చేస్తున్న విషయం వెంటనే తెలుసుకున్న మండల విద్యాశాఖ మధుసూదన్ స్కూల్ వద్దకు చేరుకొని పరిస్థితిని ఆరా తీశారు. గ్రామస్తులతో విద్యాశాఖ మాట్లాడడం జరిగింది. హెడ్మాస్టర్ పై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. తమ డిమాండ్లపై విచారణ జరగాలని ఎంఈఓను కోరారు. హెడ్మాస్టర్ తో ఎంఈఓ మాట్లాడారు. ఆమె సమాధానం పట్ల ఆయన కూడా ఆగ్రహం చూపారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రాస్తామని ఎంఈఓ గ్రామస్తులు హామీ ఇచ్చారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎంఈఓ చెప్పగా గ్రామస్తులు ఆందోళన విరమించగా హెడ్మాస్టర్ స్కూల్‌లోకి ప్రవేశించారు. అదే ఆందోళనలో గ్రామస్తులు ఉపాధ్యాయులకు సహకరిస్తూనే సమస్యపై నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన జిల్లా ఏపీ హంస నాయకులు

▶ **పలు సమస్యలపై మంత్రికి వినతి**



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రభుత్వ ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కాలేజ్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను శుక్రవారం జిల్లా ఏపీ హంస అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్, హంస గౌరవ అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఆర్ ఇందిర తదితరులు వైద్య ఆరోగ్య శాఖలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఏపీ విపి నందు 195 మెటర్నరీ అసిస్టెంట్లకు ఆరు నెలలుగా జీతాలు రాని పరిస్థితి గురించి తమరు దృష్టికి తీసుకురాగానే కొంతమేరకు ఫైల్ మూమెంట్ కదిలిందని వీరికి త్వరితగతిన జీతాలు వచ్చేటట్లు చూడాలని, హెల్త్ ఎడ్యుకేటర్ గెజిటెడ్ ఫైల్ గతంలో పిఆర్సి ఆమోదం పొంది ఫైనాన్స్ వారు ఆమోదించబడి చివరి దశలో ఉన్న హెల్త్ ఎడ్యుకేటర్ పోస్ట్ గెజిటెడ్ చేయాలని పచ్చ ఇంకు పెన్ను పెట్టుకునేందుకు పర్మిషన్ తప్ప ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని, హెల్త్ ఎడ్యుకేటర్ శిక్షణ పూర్తి చేసుకొని 15 సంవత్సరాలుగా వెయిట్ చేస్తున్న ఏఎన్ఎంలకు హెల్త్ అసిస్టెంట్స్ కు హెల్త్ సూపర్వైజర్లకు హెల్త్ ఎడ్యుకేటర్‌గా పదోన్నతి కల్పించాలని, 143 రేష్నలైజేషన్ పై నిర్ణయం తీసుకుని పనిచేసే చోటే ఉద్యోగులకు జీతాలు వచ్చేటట్లు చూడాలని, స్టాఫ్ నర్స్ ట్రైనింగ్ చేస్తున్న ఏఎన్ఎం లకు పోస్టింగ్స్‌లో న్యాయం చేయాలని, పీహెచ్ఎన్ నుండి సిహెచ్వోలుగా పదోన్నతులు కల్పించాలని, గతంలో పర్మినెంట్ చేయబడి చిన్న చిన్న కారణాలతో రెగ్యులర్ కానీ హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మాసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు రెగ్యులర్ చేయాలని, జిల్లాల పునర్విభజనలో ప్లానింగ్ లేకుండా చేయటం వల్ల ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మంత్రి తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించడం జరిగింది. త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ హంస ఉద్యోగ సంఘ నాయకులు పరిమళ మజారుల్ల, గౌస్ బాషా, ఉమా ధనలక్ష్మి పృధ్వి బ్రహ్మేశ్వరీ మాధవ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ములుముడి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ములుముడి గ్రామం నందు ఎస్టీ విలేజ్ నందు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అక్కడ ఉన్న వారిని ఉద్దేశించి అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో గిరిజన ప్రజలు నివసిస్తున్నారు వారి జీవనశైలి ఆహారపు అలవాట్లు ఆచారాలు దుస్తులు మొదలైనవి మార్చుకోవాలని సూచించారు అలాగే మీకు ఏమి అవసరం అయినా మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చుని తెలిపారు. అలాగే మీకు ఆధార్ కార్డ్స్ పెన్షన్స్ రేషన్ కార్డ్స్ లేని వాళ్ళు మాకు ఒక అర్జీ ద్వారా తెలిపితే మేము పై అధికారులతో మాట్లాడి మీకు అందేటట్లుగా చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి ఎన్ సరస్వతి, డిస్టిక్ సర్వలెన్స ఆఫీసర్ భాస్కర్, మెడికల్ ఆఫీసర్ హర్షద్ హుస్సేన్, సీఐ మారుతి కృష్ణ, తహసిల్దార్ డి.లార్జెరస్, సర్పంచ్ కుండా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### డీఎన్ఆర్ డయాగ్నోస్టిక్స్‌ని ప్రారంభించిన

# కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన డీఎన్ఆర్ డయాగ్నొస్టిక్ సెంటర్ను కావలి శాసన సభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నొస్టిక్ సెంటర్ ల్యాబ్ ఇన్‌చార్జ్ డి.నాగేశ్వరావుని కోరారు. శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి పట్టణానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా జలదంకిలోనే అన్ని రకాల పరీక్షలను నిర్వహించే విధంగా అత్యధిక పరికరాలతో ఈ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేశారని ఈ సెంటర్‌ను మండలం లోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండరెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య చిట్టాబత్తిన మస్తాన్ రెడ్డి,తల్లపనేని మధుసూదన్ నాయుడు, మాజీ కోఆప్షన్ సభ్యులు దేవరపల్లి శ్రీనివాసులు, మునగాల తిరుమలరెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, ఐ-టీడీపీ నాయకులు ఏగూరి రఘు, మాజీ సర్పంచ్ నక్క మాధవరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సహజ సిద్ధవ్యవసాయ పద్ధతులపై అవగాహన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం బొమ్మవరంలో శుక్రవారం ప్రకృతి, సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. నెల్లూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక వ్యవసాయ అధికారిని శైలజా కుమారి పాల్గొన్నారు. అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వాడకం వల్ల పంటల నాణ్యత, భూసారం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పర్యావరణం వాతా వరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేయాలని, బీజామృ తంలో విత్తన శుద్ధి ఎలా చేయాలో వివరించారు. నత్రజని, భాస్వరం పొటాషియం మొక్కలకు అందించే సూక్ష్మజీవుల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒరిని గ్రామ సర్పంచ్ రావెళ్ల మల్లికార్జునరావు కోరారు. మండలంలోని వరిని- దండిగుంట గ్రామాల ప్రాథమికోన్నత పాఠశాలలో కళాజాతర ద్వారా శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయని విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులను వ్యాధులు బారిన పడకుండా చూడాలని కోరారు. అంతేకాకుండా గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని పరిశుద్ధ నిర్మాణాలకు ప్రజల సహకారం కూడా చాలా అవసరమని కళా జాతర ద్వారా కళాకారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీటీసీ భక్తవత్సలయ, కార్యదర్శి సుకన్య, హెచ్ఎం భక్తవత్సలయలో పాల్గొన్నారు.

## మన చేతుల్లోనే మన ఆరోగ్యం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఉందని దంపూరు గ్రామ సర్పంచ్ సురేంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని దంపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్యం వ్యాధుల నివారణపై కళాజాతుల ద్వారా శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా స్నానం చేయటంతోపాటు భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మనం పరిశుభ్రంగా ఉంటే అనారోగ్యం దూరం అవుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళాజాత బృందం పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవాల్లో పాల్గొన్న సోమిరెడ్డి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గంగమ్మ తల్లి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలపై వుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం పొదలకూరు పట్టణంలోని శివాలయం వీధిలో కొలువైయున్న భక్తుల కొంగు బంగారం శ్రీ గంగమ్మతల్లి కొలుపు మహోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయన్ను మేళ తాళాలతో ప్రత్యేక ఆహ్వానం పలికారు. తొలుత అమ్మవారి ఆలయంలో సోమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గంగమ్మ తల్లి దయతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి నదులన్నీ జలకళ సంతరించుకున్నాయన్నారు శ్రీశైలం డ్యామ్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు అన్నీ నిండుగా వున్నాయన్నారు. గోదావరి ప్రాజెక్టులు కూడా జలకళ సంతరించుకున్నా యన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు 8వేలు క్యూసెక్కులకు మించి నీరు రావడం లేదన్నారు. ఈ విషయం గురించి తాను అసెంబ్లీలో ప్రస్తావించగా.. నేడు



ప్రవాహం 11వేల క్యూసెక్కులు దాటిందన్నారు. నీటి సమస్యల పరిష్కారానికే నదుల అనుసంధా నంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారన్నారు. దీనిపై ఆయన నీతి ఆయోగ్ సమావేశంలోనూ మాట్లాడారని అన్నారు. నదుల అనుసంధానం అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని సీఎం వివరించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు రైతు ప్రయోజనాల గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు బాగా పండి రైతులు, రైతు కుటుంబాలన్నీ సంతోషంగా ఉండాలని గంగమ్మ తల్లికు మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోమిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి 120 లీటర్లతో పాలాభిషేకం



- ప్రభుత్వం స్పందించి సీబీ సీఐడీతో విచారణ జరిపించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్
- జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** విజయవాడలోని సామాజిక మహా న్యాయశిల్పం డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంపై దాడికి నిరసనగా నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్‌లోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు విఆర్‌సీ సెంటర్ లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 120 లీటర్ల పాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బద్దెపూడి రవీంద్ర, న్యాయవాది కుడుముల రవికుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాజీ సభ్యులు అలగర ప్రభాకర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు తాళ్లూరు సురేష్ బాబు, మన ఎమ్మార్పీఎస్ పల్లాల శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 120 లీటర్ల పాలతో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రతి ఒక వర్గానికి ఆరాధ్య దైవమైన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డులో కొందరు దుండగులు ధ్వంసం చేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటని ఈ దుశ్చర్యను తమ అందరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు తదితరులు ఈ దుర్మార్గపు చర్య పై వెంటనే సిబిసిఐడి విచారణ జరిపించి కారకులైన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన, బహుజనులు ఏకమై తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని చేయడం జరుగుతుంది అని రాష్ట్ర దళిత, గిరిజన, బహుజన నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల అధ్యక్షులు బెల్లంకొండ వెంకయ్య, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజేష్ కుమార్, జిల్లా వైసీపీ యూత్ నాయకులు ఎం.బాబు, జిల్లా మాల మహానాడు యూత్ నాయకులు బల్లి శరత్ కుమార్ పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైస్కూల్‌ను సందర్శించిన డిప్యూటీ డీఈఓ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట మండలంలోని కావలి ఎడవల్లి జడ్పీ హైస్కూల్‌ను శుక్రవారం ఆత్మకూరు ఉప విద్యాశాఖ అధికారి కె.గోపాల్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న తరగతి గదులను ఐఎఫ్‌పి ప్యానల్స్ వాడకాన్ని విద్యార్థుల చేతివ్రాతను పరిశీలించారు. అలాగే విద్యార్థులచే చదివించారు. నిర్మాణంలో ఉన్న గదులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు పాఠశాలలో స్వయంగా తయారు చేసుకున్న వీడియోల ద్వారా ఐఎఫ్‌పి ప్యానల్స్ ద్వారా ఆంగ్ల పాఠ్య బోధన చేస్తున్న షేక్ ఇస్మాయిల్‌ను అభినందించారు. అలాగే లూసీ దా హ్యాండ్ రైటింగ్ అక్షరాల ద్వారా ఆంగ్ల నోట్ బుక్ ను వ్రాసిన ఐదవ తరగతి విద్యార్థిని నారే గోపిక పదవ తరగతి విద్యార్థిని పూరి వర్షితలను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే ఉపాధ్యాయుల



విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఓ.వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పి.సత్యకుమార్ యాదవ్‌ని నెల్లూరు రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు పముజుల సురేష్, మండల స్థాయి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను వివరించారు. మంత్రి సమస్యలు విని త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి దాచూరు వెంకటేశ్వర్లు, రూరల్ మండల ఉపాధ్యక్షుడు యర్రగల జయరామయ్య, ఉప్పుటూరు బీజేపీ గ్రామాధ్యక్షుడు బెల్లంకొండ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నూతనంగా ఎంపికైన పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఎంఈవో-1 షేక్ మస్తాన్వలి సూచించారు. శుక్రవారం మండలంలోని గండిపాళెం జిల్లా పరిషత్, మెయిన్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల అభ్యసన, పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీలతో సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.

# తహసిల్దార్‌ను కలిసిన జనసేన పార్టీ నేతలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల తహసిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.శ్రీరామకృష్ణను శుక్రవారం ఏఎస్పేట జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఏ ఎస్ పేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో తహసీల్దార్ డి.శ్రీరామకృష్ణకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏఎస్ పేట మండల నాయకులు, షేక్ అబీద్ అలీ, భానుచంద్ర, రియాజ్, ఫిరోజ్, చంద్రారెడ్డి, నాయబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అందజేసి కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కోరారు.

# రాపూరు ఎస్ఐగా మోర్ల శివ శంకర్

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** రాపూరు నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా మోర్ల శివ శంకర్ నియమితులైయారు. ప్రస్తుతం ఆయన నెల్లూరు నగరంలో సౌత్ ట్రాఫిక్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తు ఆయన సాధారణ బదిలీల్లో రాపూరు ఎస్ఐగా జిల్లా ఎస్పీ నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.



డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో..

# ప్రథమ సంవత్సరం బిటెక్ ఓరియంటేషన్ కార్యక్రమం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక మద్దూరుపాడులో ఉన్న డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కాలేజీ వ్యవస్థాపకులు నిర్వహించారు. అనంతరం కళాశాల చైర్మన్ దాంశెట్టి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో ఇంజనీరింగ్ విద్యార్థుల బాధ్యత కీలకమైనదని తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఇంజనీరింగ్‌లో ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం విద్య సాధన చేయాలని ప్రతి విద్యార్థికి విద్య ఆస్తి అని ఆవిద్యార్థి ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును పొందాలని వారు తెలిపారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు సాంకేతిక విద్యలో మంచి ప్రావీణ్యత గల అధ్యాపకులచే, అత్యాధునికమైన ల్యాబ్ సౌకర్యంతో డిజిటల్ లైబ్రరీ, విశాలమైన క్రీడామైదానం అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దిష్ట లక్ష్యం సాధన దిశగా ఉజ్వల భవిష్యత్తును విద్యార్థులు అలవర్చుకోవాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకమైన విద్య వారి మేధస్సును పెంచుతుందని, ఉద్యోగ సాధనకు విద్య ఎంతో అవసరమని ప్రతి విద్యార్థి ఉద్యోగమే లక్ష్యముగా, విద్యాభ్యాసం కొనసాగించాలని తెలిపారు. 100శాతం ఉద్యోగ కల్పనే లక్ష్యంగా డీబీఎస్ కళాశాల పనిచేస్తుందని, ఇంత వరకు డీబీఎస్ కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు బహుళ జాతీయ కంపెనీలలో ఇంజనీర్లుగా, సాఫ్ట్‌వేర్‌లుగా స్థిరపడి మంచి ఉన్నత స్థాయిలో ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల పంటలపై ప్రభావం

# సాగులో వైవిధ్యంపై రైతులకు శిక్షణ




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆత్మ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతిదేవి మర్రిపాడు మండలం లోని పడమటి నాయుడుపల్లి, చుంచులూరు గ్రామ రైతులకు శుక్రవారం వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా అకాల వర్షాలు అనావృష్టి కరువు పరిస్థితులు కొత్త చీడపీడల బెడద, పలు పంటలలో వైరస్ తెగుళ్ళు, రసం పీల్చే పురుగుల బెడద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటి నివారణ రసాయనిక పురుగు మందుల మీద ఆధారపడి విచక్షణారహితంగా వాడటం వల్ల భూకాలుష్యం, వాతావరణ కాలుష్యం, ఎదురవుతుందని ఈ సమస్యలు అన్నిటికీ వాతావరణంలో వస్తున్న మార్పులే కారణమని వివరించారు. ఈ సమస్యలను అధిగమించటానికి అంతర పంటల సాగు, సేంద్రియ ఎరువుల వాడకం సమతుల ఎరువుల వాడకం, సమగ్ర సస్యరక్షణ పాటించాలని తెలిపారు. రైతులు సుస్థిర ఆదాయం పొందుటకు మిశ్రమ వ్యవసాయం, ఉద్యానవన పంటల సాగు, పశుగ్రాసాలు, పెరటి కూరగాయల సాగు, కోళ్ల పెంపకం మొదలగునవి చేసుకోవాలని తెలిపారు. జి.మధురిమ, జిల్లా వనరుల కేంద్రం పచ్చ రొట్ట ఎరువులు, జీవన ఎరువులు, భూసార పరిరక్షణ గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.రామ్మోహన్ అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి వ్యవసాయ శాఖ రాయితీలు అందించే పచ్చ రొట్ట ఎరువులు వాడకాన్ని అలవాటు చేసుకుని మంచి నాణ్యత గల దిగుబడులని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి, సిహెచ్ రాజశేఖర్ ఉద్యానవన శాఖకు సంబంధించిన రాయితీలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పడమటి నాయుడు పల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు, చుంచులూరు గ్రామ ఉద్యానవన సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట : మన్నేటి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మం దలంలోని వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుభదిన భోజన్ కార్యక్రమంలో భాగంగా శనివారం తన పెళ్లి రోజును పురస్కరించుకొని తన సొంత నిధులతో విద్యార్థులకు చికెన్ బిర్యానీ, స్వీట్, వడ, ఐస్క్రీమ్, అరటిపండు అందజేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతోందన్నారు. శుభదిన్ భోజన్ పథకంలో భాగంగా విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించాలని, వారికి తన సొంత నిధులతో బహుమతులు అందజేస్తానన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.



ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 శ్రీనివాసులు, హెచ్ఎం బలరామయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రసూల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం కాజేసి.. నగదు దోచేసి..

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఏటీఎం సీక్రెట్ పిన్‌కోడ్ చేయిస్తానని నమ్మించి ఓ వ్యక్తి నుంచి ఏటీఎం కార్డును చాకచక్యంగా తీసుకొని నగదు దోచేసిన సంఘటన శుక్రవారం ఉదయగిరి పట్టణంలో చోటుచేసుకొంది. వివరాల మేరకు.. మండలంలోని పుల్లాయపల్లి గ్రామానికి జే.గురు నారాయణ తన ఏటీఎం కార్డుకు సీక్రెట్ పిన్కోడ్ చేయించుకోనేందుకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఏటీఎంకు వచ్చాడు. అతనికి తెలియకపోవడంతో అక్కడే ఏటీఎంలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తిని సీక్రెట్ పిన్కోడ్ చేయించాలని అడిగాడు. తాను కూడా సీక్రెట్ పిన్‌కోడ్ చేసుకుంటున్నానని నమ్మబలికాడు. సీక్రెట్ పిన్‌కోడ్ చేసే క్రమంలో అతని వద్దనున్న ఏటీఎం కార్డును గురునారాయణకు ఇచ్చి గురునారాయణ ఏటీఎం కార్డును తీసుకొన్నాడు. వెంటనే పక్కనే ఉన్న హెచ్‌పీ పెట్రోలబంకులో రూ.4,500లకు కార్డుపై పెట్రోల్ పట్టించుకోవడంతోపాటు దుత్తలూరు ఏటీఎంలో రూ.40 వేలు నగదు డ్రా చేశాడు. తన ఖాతా నుంచి డ్రా అయినట్లు గురునారాయణ సెల్‌ఫోన్‌కు సందేశం రావడంతో మోస పోయాయని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో కలిసి ఉదయగిరి, దుత్తలూరులో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

▸ నవాబుపేట సీఐగా అన్వర్ బాషా బాధ్యతలు




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని సీఐ షేక్ అన్వర్ బాషా తెలిపారు. శుక్రవారం ఆయన నవాబుపేట నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అన్వర్ బాషా మీడియాతో మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమస్యలపై నిర్భయంగా తనకు ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అదేవిధంగా వినాయక చవితి పండుగ నేపథ్యంలో బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన అన్వర్ బాషాకు ఎస్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యాపార సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య రైస్ వ్యాపార సంస్థను శుక్రవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ.. వ్యాపారం దినదినం అభివృద్ధి చెందాలని అలాగే పట్టణ ప్రజలకు సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు కూడా పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పట్టణ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తట్టవర్తి రమేష్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రియాజ్‌ను సన్మానించిన ఎస్ఎంసీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నూతనంగా ఎంపికైన పాఠశాల యాజమాన్య కమిటీ టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ రియాజ్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో టీడీపీ సానుభూతిపరుల విజయానికి సహకరించడంతో ఆయన్ను కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ సందానీ, బాదర్బాషా, నవాజ్, ఖాలీద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల ఆధునీకరణకు నిధులు ఇవ్వండి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆసుపత్రుల ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమారును కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. నెల్లూరు నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందచేసారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి నూతన భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకై మంత్రి సత్యకుమార్‌కి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మెమరాండం అందచేసారు. ఇందులో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను 2.5 కోట్ల వ్యయంతో ఆధునీకరించి సెంట్రల్ ఆక్సిజన్ పైప్ లైన్, పోస్ట్ మార్టం రూమ్ నిర్మాణం, డెంటల్ ఎక్స్ రే మిషన్, మరియు 50 కేవి జనరేటర్ తదితర సౌకర్యాల కల్పించాలని కోరారు. నియోజకవర్గ కేంద్రమైన కోవూరులో శిధిలావస్థకు చేరిన కమ్యూనిటి హెల్త్ సెంటర్ స్థానంలో 5 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనం నిర్మించవలసిందిగా మంత్రికి వినతిపత్రం అందించారు. ఇందుకూరుపేట మండలం మైపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం శిధిలావస్థకు చేరుకున్న కారణంగా 1.5 కోట్ల వ్యయంతో పాత భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని కోరారు. బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని వవ్వేరు, జొన్నవాడ, కోవూరు మండలంలోని ఇనమడుగు, ఇందుకూరుపేట మండలలోని జగదేవిపేట, కొడవలూరు మండలంలోని కొడవలూరు, యల్లాయ పాళెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో కాన్పుల వార్డులకు ఏసిలు, 2 కెవి సోలార్ ప్యానల్స్, వాటర్ ప్లాంట్స్, కంప్యూటర్లు, ప్రింటర్స్ విత్ స్కానర్స్, ఈసిజి మిషన్స్, ఫ్రిడ్జులు అత్యవసరంగా ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి సత్యకుమార్ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వివరాలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, ముంగమూరు శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భోజన శాల నిర్మాణానికి శంకుస్థాపన

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భోజనశాల గది నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భోజనశాల నిర్మాణానికి 1984-85 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు కోలా ఓబయ్య, పెంచలయ్య చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్మించనున్నారు. హెచ్ఎం, లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిదని ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కాంద్ర రాఘమ్మకు ఎమ్మెల్యే నివాళి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాంద్ర రఘురామ నాయుడు తల్లి అయిన కాంద్ర రాఘమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నాగులవరంలోని వారి నివాసానికి విచ్చేసి ఆమె మృతదేహాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## త్రాగునీటికి తప్పని తిప్పలు



ప్రహరీకి కూడా నోచుకోని తహసిల్దార్ కార్యాలయం

*(మొదటి పేజీ తరువాయి)*

నెల్లూరు - ముంబై జాతీయ రహదారి అయినందున నిత్యం ఆర్టీసీ బస్సులు వందలాది లారీలు కార్లలో ప్రయాణికులకు ఇదే పరిస్థితి. అటు జిల్లా కేంద్రానికి ఇటు వైయస్సార్ కడప జిల్లాకు సెంటర్ పాయింట్ మర్రిపాడు మండల కేంద్రం. అందువలన ఆర్టీసీ బస్సులు మధ్యాహ్నం వేళ భోజనానికి ఉదయం సాయంత్రం టిఫిన్లకు నిలుస్తుంటాయి. ఈ తరుణంలో మహిళలు మలమూత్రాలు తీర్చుకునేందుకు కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో నాన్న అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా మర్రిపాడు సెంటర్లో బస్ షెల్టర్ కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నేళ్లు గడిచిన బస్టాండ్ లేకపోవడం దారుణమని వాపోతున్నారు. రహదారి



కనీస వసతులకు కరువైన మర్రిపాడు సెంటర్

పక్కనే నిలబడి గంటలకు కొద్ది పడిగాపులు కాసి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మర్రిపాడు సెంటర్లో వీధి దీపాలు కూడా వెలగక పోవడంతో రాత్రివేళలో సెంటర్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ప్రధానంగా ట్రాఫిక్ సమస్య కూడా మొదలైంది. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం కరటంపాడు నెల్లూరుపాలెం డిసిపల్లి వంటి సెంటర్లలో రహదారిని విస్తరించినప్పటికీ మర్రిపాడు సెంటర్‌ను మాత్రం అలాగే ఉంచడం ఎందుకో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మర్రిపాడు సెంటర్‌ను విస్తరించకపోవడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడి పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి..**

మర్రిపాడు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజానీకానికి మౌలిక వసతులు లేకపోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. ఆ ప్రభుత్వ కార్యాలయాల వద్ద త్రాగునీరు కూడా లేకపోవడంతో మర్రిపాడు సెంటర్‌కు వచ్చి రెండు రూపాయలు వెచ్చించి దాహార్తి తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటుగా ఆ ప్రజలకు మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో వారి అవస్థలకు అంతులేకుండా పోతుంది. ఆ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు మాత్రం త్రాగు నీటిని ఆ కార్యాలయాల్లోనే ఏర్పాటు చేసుకొని వారి దాహరి తీర్చుకుంటున్నారే తప్ప ప్రజలు గోడును పట్టించుకునే పాపాన పోలేదు. సంవత్సరాల తరబడి ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవని మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఎన్నికల అప్పుడు మాత్రం అది చేస్తాం ఇది చేస్తామని గొప్పలు చెప్పడం తప్ప కనీసం త్రాగునీటి వసతిని కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు కరువయ్యాయని ఆరోపిస్తున్నారు. వెంటనే మర్రిపాడు సెంటర్‌లో వసతులు కల్పించి అటు ప్రయాణికులకు ఇటు ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వివక్షత తగదు..



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత తగదని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫర్ ఇండియా లింక్ వర్కర్స్ సంస్థ సిబ్బంది సుప్రియ అన్నారు. మండలంలోని రామతీర్థం సచివాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పట్ల ఇంకా వివక్షత కొనసాగుతుందని అలా చేయటం మంచిది కాదన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకినవారు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకుంటూ డాక్టర్ సూచనల మేరకు మందులు తీసుకున్నట్లయితే వారి జీవితకాలం పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. సురక్షితంగానే శృంగారం శుభ్రం చేయని సూదుల వల్ల ఎయిడ్స్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, కలసి భోజనం చేయడం వల్ల స్నేహం చేయటం వల్ల ఎయిడ్స్ వ్యాధి రాదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధి కీలకం..



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** గాంధీ కలలగన్న గ్రామ స్వరాజ్యానికి పంచాయతీల అభివృద్ధి కీలకమని ఎంపీడీవో శ్రీనివాసులరావు అన్నారు. మండలంలోని వరిని చెత్త సంపద కేంద్రం వద్ద శుక్రవారం సర్పంచులు కార్యదర్శులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ద్వారా పంచాయతీకి ఆదాయ వనరులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చెత్త సంపద కేంద్రాలతో పాటు ఇంటి పన్నులు కులాయి పన్నులు వసూలు చేసుకుని పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు అంతేకాకుండా ఇతర ప్రత్యామ్నాయ ఆదాయం గుర్తించి పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఎందుకోసంగా సర్పంచులు కార్యదర్శులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధితోపాటు గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను కూడా గుర్తించి త్వరితగతిన వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరిని గ్రామ సర్పంచ్ రావెళ్ల మల్లికార్జునరావు, దండుగుంట సర్పంచ్ సుప్రజ ఎంపీటీసీ భక్తవత్సలయ, కార్యదర్శి సుకన్య, మండలంలోని సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో జరుగుతున్న శిక్షణ తరగతులలో 2వ రోజు క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రయ్య చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద శిక్షణ ఇచ్చారు. చెత్త నుంచి సంపద కేంద్రంలో చెత్తను ఏవిధంగా వేయాలో సంపద సృష్టించాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతిని వైసీపీ ప్రభుత్వం పెంచి పోషించింది

- గత అరాచక ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారు
- అమిత్ షా ప్రచారం తోనే.. నా గెలుపుకు బాటలు పడ్డాయి
- ప్రజలు మేచుకునే విధంగా పాలనా సాగిస్తాం
- ఆరోగ్యశ్రీని ఎన్‌టిఆర్ వైద్యసేవగా మారుస్తున్నాం
- ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటా.. : మంత్రి సత్యకుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అవినీతిని గత వైసిపి ప్రభుత్వం పెంచి పోషించిందిఅని, అరాచక ప్రభుత్వాని ప్రజలు తరిమికోట్టారని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాకమంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్మవరంలో అమిత్ షా మొదటి ప్రచారంతోనే ధర్మవరంలో నా గెలుపుకు బాటలు పడ్డాయని, ఈ గెలుపుతోనే తాను రాష్ట్ర మంత్రిగా అయ్యానని, ఇది తనకు భగవంతుడు రూపంలో ఇచ్చిన అదృష్టంగా బావిస్తున్నానన్నారు. శుక్రవారం పలు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేందుకు నెల్లూరుకు విచ్చేసినా సత్యకుమార్‌కు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సింహపురి హాస్పిటల్ హైవే వద్ద గనంగా స్వాగతం పలికారు. అక్కడ నుండి భారి వాహనాలతో ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగినా పలు అభివృధి కార్యక్రమాలను ప్రారంబించారు. కిలారి తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో, జిల్లా బీజేపి నేతలు ఏర్పాటు చేసిన సమావేశానికి సత్యకుమార్ ముఖ్యఅతిధిగా విచ్చేసిన అయన కార్యకర్తలను ఉద్దేసించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు మెచ్చుకునే విధంగా పాలనా చేస్తామని అయన ధిమా వ్యక్త్వం చేసారు. ఆరోగ్యశ్రిని ఎన్టీర్ వైద్య సేవగా పేరు మరుస్తున్నమన్నారు. మెట్టినింటి నుంచి పుట్టింటికి వచినంత ఆనందంగా వుందని నెల్లూరుతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వెంకయ్య నాయుడుతో కలసి నెల్లూరుకు తరచుగా రావడంతో అందరితో పరిచయాలు ఏర్పడ్డాయని, నెల్లూరు నుంచే పునాది పడిందన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది పార్టీ సిద్దాంతాలతో పనిచేసిన సీనియరు ఉన్నప్పటికీ నాకు మంత్రిగా అవకాసం రావడం సంతోషంగా ఉందన్నారు. ధర్మవరంలో తన గెలుపుకు అనేకమంది కార్యకర్తలు నెల్లూరు నుండి ధర్మవరం విచేసి తనకు తెలియకుండానే ఇంటింటా ప్రచారం చేసి సత్యకుమార్ మంచివాడు గెలిపించందని విసృతంగా ప్రచారం చేసిన పార్టీ నేతలు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ విజన్ వున్నా నేత అని ఎపిలో 8 ఎమ్మెల్యేలు, 3 ఎంపీలు గెలిపించిన ప్రజలకు పార్టీ కార్యకర్తలకు కేంద్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో ప్రజలు ఎన్డీయే కూటమిని గెలిపించి చాల కోరికలతో ఆశగా ఎదురు చుస్తున్నరన్నారు. అయితే రాష్ట్ర పరిశితి అస్త వ్యస్తంగా వుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజల ఆకన్ర్యాలకు, మనోభావాలకు ప్రభుత్వం అనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో మనది ఒక పార్టీ అని, ప్రభుత్వ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలకి ఇచిన వాగ్దానాలను తప్పక అమలు చేస్తామని ఆయన రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచారు. తాను ముమ్మాటికి నెల్లూరు వాసినేనని ప్రతి కార్యకర్తల, పార్టీ నేతలను పేరు పేరున పిలవగాలనని అన్నారు. 2030 కల్లా దేశంలో ఏపీ 2,3 స్థానాల్లో ఉంటుందని ఆయన ధీమాగా చెప్పారు. ప్రధాని మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకేల్తామన్నారు. కొంతమంది దొంగలుగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని, పరోక్షంగా కేంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమేతారు. అంతకు ముందు రాష్ట్ర బీజేపీ నేత భారతృకుమార్ యాదవ్ మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవడం, మంత్రి పదవి రావడంపి ప్రతి కార్యకర్త సంతోషంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్తను, నేతను పలకరించడం సత్యకుమర్కు మొదటినుంచి అలవాటేనని అన్నారు. సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. సత్యకుమార్ జిల్లా మంత్రిగానే కార్యకర్తలు భావిస్తున్నారని అన్నారు. సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. సత్యకుమార్ ఎబివిపి నుండి తన ప్రస్తన్నాన్ని ప్రరంభిరని అన్నారు. అమిత్ షా, నరేంద్ర మోదిలు సత్యకుమార్‌కు జాతీయ కార్యదర్శిగ భాద్యతను అప్పగించిరాష్ట్రలో విస్తృతంగా పర్యటించి పార్టీని ముందుకు నడిపించాలని సుచిన్చారన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో సత్యకు టికెట్ ఇచి స్వయంగా అమిత్ షా ప్రచారం నిర్వహించి సత్యాని గెలిపించి మంత్రిగా పదవిని కట్టబెత్తరన్నారు. ఈ కార్యక్రమలో బీజేపి నేతలు వంశీధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కందుకూరు సత్యనారాయణ, కాకు విజయలక్ష్మి, కమల, రాజేశ్వరమ్మ, ఆర్డీ విల్సన్, రఘునాధ రాజు, గడ్డం విజయ్, ఈశ్వరయ్య, వీ రాజేష్, వెంకయ్య నాయుడు, ఆమంచి శ్రీనివాసులు, జిల్లా నలుమూలల నుంచి వచిని నేతలు, కార్యకర్తలు అధిక సంక్యలో పాల్గొన్నారు. చివరగా నెల్లూరు బిజెపి నేతలు సత్యకుమార్ యాదవ్‌ను గజ మాలతో ఘనంగా సత్కరించారు.

## విద్యతోనే గిరిజనుల అభ్యున్నతి : జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు, అర్బన్, మేజర్‌న్యూస్ :** గిరిజను లందరూ చదువుకుని అభివృద్ధి చెందాలని, విద్యతోనే ఏద్కైనా సాధ్యమనే విషయాన్ని గిరిజనులకు అర్థమయ్యేలా వివరించి వారి ఉన్నతికి అందరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని బీవీ నగర్‌లో గల గిరిజన సంక్షేమ భవన్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చ్కెర్మన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, ఐటిడిఏ అధికారులు, గిరిజన సంక్షేమ నాయకులు హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చ్కెర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ గిరిజనులకు విద్య, వైద్యం అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన కుటుంబాల్లో ఇంకా ఆధార్‌కార్డులు లేనివారికి ఆధార్ కార్డులు అందించాలన్నారు. రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలతో చాలామంది గిరిజనులు వైద్యం కూడా చేయించుకోలేని దుస్థితిలో వున్నారని, వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆధార్‌క్యాంపులను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఎటువంటి ఆధారాలు లేని గిరిజనులకు ఆధార్‌కార్డులు : కలెక్టర్

ఎటువంటి ఆధారాలు లేకుండా వున్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులను ఇప్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. జిల్లాలో 10 వేలమందికి పైగా ఎస్టీలు ఆదార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారని,అలాంటి వారికి ఆదా కార్డులు ఇవ్వడానికి చర్యలు చేపట్ట మన్నారు. ఇప్పటికే ఎంపిడివోలకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఆధార్‌కార్డు లేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు నాన్ అవైలబుల్ సర్టిఫికెటు, అఫిడవిట్ తయారుచేసి దరఖాస్తు చేయించాలని ఆర్డీవోలు, ఎంపిడివోలు, తహశీల్దార్లను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. ఆధార్‌కార్డులతో ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అంది, ఆ కుటుంబాలు ఆనందంగా వుంటాయని చెప్పారు. గిరిజన సంఘాల నాయకులు కూడా ఎటువంటి ఆధారాలు లేని గిరిజనులకు సాయం చేసి ఆధార్ కార్డులు ఇప్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్టీల విద్య వైద్యం పై దృష్టి పెడతామన్నారు. వయోజన విద్యా శాఖ ద్వారా ఎస్టీలకు విద్యా కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా 150 ఎస్టీ యువతకు డీఎస్సీ కోసం శిక్షణా నిర్వహిస్తున్నామన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన గిరిజన నృత్య ప్రదర్శనలు, ఆదివాసీల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఎస్టీ పిల్లలకు ఆదార్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ పరిమళ, ఎపివో జ్యోత్న్న, గిరిజనసంఘాల నాయకులు కల్లూరి చిన్న పెంచలయ్య, పులి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన చైర్మన్లతో నాయకులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పాఠశాలల అభివృద్ధికి ఏర్పాటు చేసిన ఎన్నికలలో అన్నవరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సత్తా చాటారు. అన్నవరం పంచాయతీకి చెందిన తెలుగుదేశం నాయకులు ఎంపీటీసీ కోర్సిపాటి మాధవరెడ్డి, పూనూరు రామకృష్ణారెడ్డిలు కలిసి ప్రత్యర్థి పార్టీలను మట్టికరిపించి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు అన్నవరం పంచాయతీ పరిధిలోని నాలుగు పాఠశాలలో విజయం సాధించి కానుకగా సమర్పించారు. టీడీపిని ఓడించాలని వైసీపీ నేతలు చేసిన ప్రయత్నాలను ఇద్దరు నేతలు తిప్పి కొట్టారు. అన్నవరం పంచాయతీ మొత్తం తెలుగుదేశం పార్టీ గెలవడంతో మండలంలో ఆ ఇద్దరు నేతలు చేసిన కష్టానికి ఫలితం లభించిందని పార్టీ పెద్దలు చెప్పడం ఎంతో విశేషం. జలదంకి మండలం అన్నవరం పంచాయతీలోని నాలుగు స్కూళ్లలో అన్నవరం మెయిన్ విద్యా కమిటీ చైర్మన్ పర్వత రెడ్డి శర్వాణి, వైస్ చైర్మన్ గుర్రంకొండ మౌనిక అన్నవరం ముస్లిం కాలనీ స్కూలుకు విద్యా కమిటీ చైర్మన్ షేక్ ముస్తఫా, వైస్ చైర్మన్ షేక్ మనీషా అన్నవరం గిరిజన కాలనీలో స్కూలుకు విద్యా కమిటీ చైర్మన్ ఇండ్ల శ్రీనివాసులు, వైస్ చైర్మన్ పొట్లూరి వెంకట రమణమ్మలు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అన్నవరం యూపీపీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వేల్పుల సుకన్య, వైస్ చైర్మన్‌గా గోచిపాతల రజిని పోటీ చేసి తెలుగు దేశం పార్టీ సానుభూతిపరులు విజయం సాధించారు.

## 1వ పట్టణ సీఐగా ఎండీ ఫిరోజ్ బాధ్యతలు




కావలి, మేజర్‌న్యూస్ : కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేయుచున్న రాజేష్ బదిలీ అయ్యారు. ఆ స్థానంలో కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేయుచున్న ఎండి. ఫిరోజ్ కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తను గతంలో నెల్లూరు, ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించినారు. విధులు నిర్వహించే సమయంలో తను పోలీస్ శాఖకు ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా ఉన్నత అధికారులు మన్ననలు కూడా పొందడం విశేషం.

### చిల్డ్రన్స్ పార్క్ రోడ్‌లో వాహన చోదకుల

# వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ఆట మైదానం నందు అక్రమ రబ్బిష్, చెత్త తోలకం నిలుపుదల చేయాలని, 50 సం.లు చరిత్ర కలిగిన ప్రభుత్వ నృత్య, సంగీత కళాశాలకు సొంత భవనం ఏర్పరచాలని, నీట్ పరీక్షల మార్కులు వాల్యుయేషన్ నందు విద్యార్థినికి న్యాయం చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేధికలో జనసేన కిషోర్ గునుకుల నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిల్డ్రన్స్ పార్క్ సందు నందు అనేక దేవాలయాలు ఉన్నందువలన గృహిణులు మహిళలు అటు ఇటు తిరుగుతూ ఉంటారు. అక్కడ వేగ పరిమితిని నియంత్రించే సూచికలు స్పీడ్ బ్రేకర్లు లేనందున తరచూ ఆక్సిడెంటులు జరుగుతూ అనేకమంది ప్రాణాలు బలి అవుతున్నాయి. రెండు రోజుల క్రితం కూడా ఒక నడివయసుకురాలైనా మహిళ వాహన చోదకుల వేగానికి బలి అయింది. కావున వెంటనే చర్యలు తీసుకొని స్పీడ్ బ్రేకర్లు గాని వేగ పరిమితికి సంబంధించిన సూచికలు గాని పెట్టవలసిన అవసరం ఉంది. పిల్లల మానస వికాసానికి ఆటలు ఎంతో తోడ్పడతాయి ప్రభుత్వం మోడల్ స్కూల్ నందు గల ఆట మైదానం స్కూలులోని వారికే కాక బయట వారు కూడా ఆదుకునే వారు ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రబ్బీష చెత్తాచెదారంతో నింపివేసి పిల్లలకు ఆట మైదానాన్ని దూరం చేశారు. స్థానిక నాయకులు. అక్కడ ప్రిన్సిపల్ వాలీబాల్ ఆటకు మైదానం సిద్ధం చేసినప్పటికీ మరుసటి దినమే రబ్బిష్ తోలించి ఇబ్బంది కలుగ జేగురు ఆట మైదానం శుభ్రపరచి ఆట స్థలమునకు చుట్టు ప్రహరీ ఏర్పాటు చేసి రబ్బిష్ ను తోలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ ఆవరణంలో 2014లో బీఈడీ కళాశాల స్థాపించేందుకై ఏర్పాటు చేసిన భవనం ఖాళీగా ఉండి అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నవి. కాబట్టి సీసీ కెమెరా ఏర్పాటు చేసి భవనము ఆధునికరించి ఉపయోగించుకోవాల్సి ఉంది. ఐదు దశాబ్దాల చరిత్ర కలిగి ఎంతో మంది కళాకారుల కేంద్రంగా నిలిచిన జిల్లా నృత్య, సంగీత పాఠశాలకు సొంత భవనం, శిక్షకులు, సౌకర్యాలు కరువై ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వ స్థలాల్లో వారికి భవనం ఏర్పాటు చేసి కళలను ప్రోత్సహించండి నీట్ ర్యాంక్ విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్థాపానికి గురి అయిన విద్యార్థిని ఓఎంఆర్ షీట్‌కి కీ ఆన్సర్ షీట్‌కి బేరుజువేస్తే దాదాపుగా 300 మార్కులు తక్కువగా వచ్చాయని విలపిస్తుంది చొరవ తీసుకొని ఇప్పటికే మూడుసార్లు నీట్ ఎగ్జాం రాసినందున ఇకపై నీట్ రాసే అవకాశం లేనందున ఆ పాపకు పరిష్కార మార్గాలను చూపించండి గతవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానిక భవన నిర్మాణాలకి అనుమతులకు అల్లాడుతూ కార్పొరేటర్లు, స్థానిక నాయకులతో పీడించబడుతున్న ప్రజలకు సత్వరమే త్వరితగతిన న్యాయం చేస్తూ మంత్రి పొంగూరి నారాయణ నాయకుడంటే ఇలా ఉండాలని నిరూపిస్తున్నారు. ప్రజా నాయకులు పరిపాలక ప్రభుత్వ సిబ్బంది అందరూ ఒకే చోట ఉండి సమస్యలను పరిష్కరించడం మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. మంత్రితో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం సమస్యలు పరిష్కారం మార్గాన్ని చూపించడం అభినందనీయమని ప్రజా ప్రభుత్వం జనరంజచకమైన పాలన సాగిస్తుందని దానికి ఇది ఒక నిదర్శనం.





రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, కొండాపురం,దుత్తలూరు, వింజమూరు, సంగం, మనుబోలు, కడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


# సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై మంత్రికి వినతి



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** జిల్లాలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పి.సత్యకుమార్ యాదవ్‌కు సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ వారు వినతిపత్రం అందించారు. ఈ మేరకు మంత్రి శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు తమ సమస్యలను మంత్రికి వినతిపత్రం రూపంలో వివరించారు. 2007, 2008, 2009, 2010, 2011 సంవత్సరాలనుండి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని సబ్ సెంటర్లలో సెకండ్ ఏఎన్ఎంలుగా కాంట్రాక్ట్ పాతిపదికన రెగ్యులర్ సిబ్బంది సమానంగా పనిచేస్తున్నామని అయితే తమకు చాలీ చాలని జీతం అందిస్తున్నారని, తమ కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణలకు తీసుకొని తమ సమస్యలను వెంటనే పరిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా అరాకొర జీతాలతో పనిచేస్తున్న 1420 మంది సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులైజ్ చేసే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చొరవ చూపాలని ఈ సందర్భంగా వినతిపత్రం ద్వారా సెకండ్ ఏఎన్ఎంలు మంత్రికి తెలియజేశారు. జిల్లాలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలలో 50 సంవత్సరాలు పైబడిన వారు ఎక్కువగా ఉన్నారని, చాలామంది కాంట్రాక్ట్ పద్ధతులను పనిచేస్తూ చనిపోవడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి సెకండ్ ఏఎన్ఎంలు తీసుకురావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై ముఖ్యమంత్రితో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటామని వినతి పత్రం అందించిన సెకండ్ ఏఎన్ఎంలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలియజేశారు. మంత్రికి వినతిపత్రం అందించిన వారిలో ఎస్.దేవకీ, యస్ నీరజ, ఏ.రాజీ, జీ.ఎస్తేర్ రాణి, జీ.సంద్ర, ఎన్.సుప్రజ, పీ.అనిల, ఎస్కే రసూల్ భీ తదితరులు ఉన్నారు.

# వ్యవసాయరంగాన్ని కాపాడాలని ఆందోళన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టకుండా రైతులను కాపాడాలని శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు తహసీల్దారు కార్యాలయం ఎదుట నినాదాలతో కూడిన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమం రోజైన ఆగస్టు 9న క్విట్ కార్పొరేట్ కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. బడా కంపెనీల నుంచి వ్యవసాయాన్ని కాపాడాలని ఈ ఆందోళన చేపడుత ఉన్నామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఆత్మహత్యలు లేకుండా చేస్తామని, స్వామినాథన్ కమీషన్ సూచన మేరకు పంటలకు మద్దత ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు నీటిమూటలుగా మిగిలాయన్నారు. రైతు, కౌలు రైతులకు వెంటనే పెట్టుబడి సాయం విడుదల చేయాలన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా సబ్సిడీ ద్వారా ఎరువులు అందజేయడంతోపాటు పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలన్నారు. పేదలకు పంచిన భూములను ఉపాధి హామీ పనుల ద్వారా అభివృద్ధి చేయాలన్నారు. ఆనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, నాయకులు ఫరుద్దీన్ బాషా, గడ్డం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

### అదానివరల్డ్ స్కూల్ విద్యార్థికి..

# తైక్వాండ్‌లో బంగారు పతకం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థిని జి.కృష్ణ జషిత రాష్ట్ర స్థాయి తైక్వాండ్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సిరియాల శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తాడిపత్రి పట్టణం నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండ్ పోటీల్లో వ్యక్తిగత, మిక్షిడ్ విభాగాల్లో తమ పాఠశాలకి చెందిన జి.క్రిష్ణజసిత అండర్ 14కేజీల స్థాయి విభాగంలో బంగారు పతకాలనీ సాధించి, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాదించిందని తెలియజేశారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ నుంచి సుమారు 500మంది పైగా విద్యార్థులు పాల్గొన్నరని, తమ పాఠశాలకి చెందిన విద్యార్థినికి బంగారు పతకం రావడం గర్వకారణ మంటూ విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు విద్యలోనే కాదు క్రీడల్లో కూడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ప్రసంశించారు. గతంలో కూడా అనేక క్రీడా ఉత్సవాల్లో పాల్గొని పాఠశాల కీర్తిని నిలబెట్టారని తెలియ జేయడంలో సంతోషందాయకమన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, వ్యాయమ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# దుగ్గిశెట్టిని కలిసిన జనసేన చిన్న



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి విజయ్ బాబును శుక్రవారం మర్రిపాడు జనసేన నాయకులు చిన్న నెల్లూరు నగర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ ఉన్నత ఉన్నత హైస్కూల్ యాజమాన్య నూతన కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా చిన్నాను శాలువతో సత్కరించి పార్టీ కోసం చిన్నా చేస్తున్న సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుమాది నరసింహ, రాయల్ వంశీ కృష్ణ పాలవలపు కోండలరావు పాల్గొన్నారు.